# తెలుగు

# బాలభారతి

## రెండవ తరగతి



# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్–2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డి–4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 01.04.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026–2027 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు బాలభారతి

## రెండవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య–శ్రవణ స్వరూపంలోని అధ్యయన–అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

## తెలుగు భాషాసమితి

శ్రీమతి భమిడిపాటి శారద, అధ్యక్షులు

శ్రీమతి టి. సుశీల, సభ్యులు
శ్రీ కే. వై. కొండన్న, సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి, సభ్యులు
శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్, సభ్యులు
శ్రీమతి రేఖ దాసరి, సభ్యులు
శ్రీమతి విద్యా బెనర్జీ, సభ్యులు
శ్రీమతి కె. అనురాధ, సభ్యులు
శ్రీమతి ఏ. ఎస్. యాదవ్, సభ్యులు
శ్రీ ప్రభాకర్ భీమనాథ్, సభ్యులు
శ్రీమతి శివకుమారి కుందర, సభ్యులు

డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్, సభ్య కార్యదర్శి

### నాణ్యత సమీక్షకులు

శ్రీమతి అరుణ దాసు నల్ల (నాణ్యత నిపుణులు)
శ్రీ. మోర గణేశం (న్యాయ నిపుణులు)
డా॥ జి. శ్రీనివాస్ (CWSN నిపుణులు)

### సంయోజకులు

**డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్**
విశేషాధికారిణి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

ముద్రణాదేశం:

ముద్రకులు :

ముఖ చిత్రము : శ్రీ భటు రాందాస్ బాగలే

చిత్రములు : శ్రీ భటు రాందాస్ బాగలే

అక్షర కూర్పు : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె

### నిర్మితి

**శ్రీమతి మిథాలి శితప్**
I/C ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ రాజేంద్ర పాండ్లోస్కర్**
నిర్మితి అధికారి

### ప్రకాశకులు

**శ్రీ హేమంత్ వ. బాబర్**
**I/C నియంత్రకులు**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ప్రభాదేవి, ముంబయి – 25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్త్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

**బాల మిత్రులారా!**

రెండవ తరగతి లోనికి స్వాగతం. తెలుగు రెండవ తరగతి 'బాలభారతి' పాఠ్యపుస్తకాన్ని మీ చేతికి ఇస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

ఒకటవ తరగతిలో తెలుగు వర్ణమాలలోని అక్షరాలు, గుణింతాల ద్వారా మీరు పదములు తయారు చేయుట ప్రారంభించారు. పాఠాలు చదవడం ద్వారా మీరు తెలుగును మంచి పద్ధతిలో మాట్లాడడం, చదవడం మరియు రాయడం నేర్చుకున్నారు. రెండవ తరగతిలో మీరు చాలా చాలా కొత్త విషయాలు నేర్చుకోవలసి ఉన్నది.

రెండవ తరగతి తెలుగు బాలభారతి పాఠ్య పుస్తకంలో చిత్రవర్ణన, గేయాలు, పద్యాలు  పాఠాలు, కథలు, చిత్రకథలు, శబ్ద సంపదపై ఆధారిత భాషా క్రీడలు, పొడుపు కథలు వివిధ భాషా కృత్యాలు మీరు కొత్తగా నేర్చుకోవలసి ఉన్నది. పాఠ్యపుస్తకములో విషయానుగుణంగా ఇవ్వబడిన వివిధచిత్రాలను పరిశీలించి స్నేహితులతో విస్తృతంగా చర్చించవలసి ఉన్నది. దానితోపాటు కబుర్లు కూడా చెప్పుకోవాలి. ప్రతి చిత్రాన్ని సూక్ష్మంగా గమనించాలి. పాఠ్యపుస్తకంలో మీకు ఆకర్షణీయమైన మరియు మాట్లాడే చిత్రాలు ఇవ్వబడినాయి. ఈ చిత్రాల ద్వారా తెలుగు భాషలో మీ విద్యాభ్యాసము అధిక ఆనందదాయకంగానూ, మనోరంజకంగాను ఉంటుంది.

పాఠ్యపుస్తకంలోని గేయాలు శృతి – లయబద్ధంగా ఉన్నాయి. ఈ గేయాలను వైయక్తికంగానూ, సామూహికంగానూ, అభినయయుక్తంగాను ప్రదర్శించినప్పుడు మీకు తప్పకుండా ఆనందం లభిస్తుంది. పాఠ్యపుస్తకంలోని విభిన్న పాఠాల ద్వారా మీరు కొత్త కొత్త విషయాలు నేర్చుకోవలసి ఉన్నది. పాఠాన్ని వింటున్నప్పుడు, అర్థం చేసుకున్నప్పుడు మరియు చెబుతున్నప్పుడు మీరు తప్పకుండా దానిలో లీనమైపోతారు. పాఠాలలోని వివిధ అంశములు మీ జ్ఞానాన్ని మరింత పెంచుతాయి, అలాగే మీకు ఆనందాన్ని ఇస్తాయి.

గేయాలు,పాటలు మరియు పాఠముల చివర ఇవ్వబడిన అభ్యాసాలు కూడా మీ ఆలోచన శక్తిని ప్రేరేపిస్తాయి. ఈ అభ్యాసాల ద్వారా మీకు ఆలోచించడానికి చాలా అవకాశం ఇవ్వబడింది. పదజాలంపై ఆధారిత వివిధ ఆటలు, పొడుపు కథలు మరియు కృత్యాల ద్వారా మీరు చాలాక్రొత్త పదాలను నేర్చుకుంటారు. ఈ కృత్యాల ద్వారా మీ పదజాలం ఖచ్చితంగా పెరుగుతుంది.

మీరంతా సృజనాత్మకతను కలిగి ఉన్నవారు. ఈ రెండవ తరగతి తెలుగు పాఠ్యపుస్తకమును అభ్యసించునప్పుడు మీకు ఖచ్చితంగా ఆనందం కలుగుతుంది.

బాల మిత్రులారా మీ అందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు .


(అనురాధ ఓక్)
**సంచాలకులు,**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004.


పుణె
తేదీ : 19 ఏప్రిల్ 2026
భారతీయ సౌరమాన తేదీ : 2 వైశాఖం1948, అక్షయ తృతీయ.

## రెండవ తరగతి తెలుగు బాలభారతి (ప్రథమ భాష)
## అధ్యయన ఫలితాల జాబిత

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 1 | 9.1 | ప్రత్యేకమైన గేయాలను, కవితలను వినడంలో ఆసక్తిని కనబరిచి వాటిని ఎందుకు. ఇష్టపడుతున్నారో కారణాన్ని స్పష్టం చేస్తారు. | 1, 3, 8, 15, 47, 51, 62 |
| 2 | 9.1.2 | 2 నుండి 3 పంక్తుల గేయాలు/పిల్లల పాటలు/కవితలను బిగ్గరగా పాడి పునరావృత్తం చేస్తారు. | 8, 22, 27, 34, 47, 60 |
| 3 | 9.2 | స్వీయ పదాలతో స్వతంత్రంగా చిన్న కవితలు/ప్రాసలు తయారుచేస్తారు. | 15, 23, 52 |
| 4 | 9.3 | అనేకసార్లు సంభాషణల ఆటలు జరగుతున్నప్పుడు ఆ సంభాషణకు ఆధారభూతమైన విషయాన్ని వదలకుండా కొనసాగిస్తారు. | 28, 38, 39, 74, 75 |
| 5 | 9.3.2 | ఏదైనా ఒక విషయానికి సంబంధించిన చర్చలో పాల్గొనుట ప్రశ్నలను ముందుంచుట మరియు దానికి ప్రతిస్పందన ఇచ్చుట, ఇస్తారు. | 55, 57, 69 |
| 6 | 9.4 | షరతులతో కూడిన సూచనలను పాటిస్తారు. | 31,35,61,70,78 |
| 7 | 9.4.2 | గణిత శాస్త్ర సూచనలను స్పష్టంగా ఇస్తారు. | 57, 58, 59, 77 |
| 8 | 9.5 | రచయిత కథను రాయడానికి గల ప్రేరణను వివరిస్తారు. మరియు తమను తాము రచయితగా ఊహించుకుంటూ కథను తిరిగి చెబుతారు. | 2, 15, 38, 43, 46 |
| 9 | 9.6 | సంక్లిష్టమైన కథలు మరియు బహుళ పాత్రలతో కూడిన సొంత కథలను తయారు చేస్తారు. | 11, 60, 68 |
| 10 | 9.7 | పాఠంలోని అపరిచిత పదాల అర్థాన్ని అర్థం చేసుకోవడానికి నిఘంటువును ఉపయోగిస్తారు. | 12, 59, 66, 75 |
| 11 | 10.1 | అక్షరాల అచ్చుల విభజన చేస్తారు. (పద ధ్వనులను గుర్తిస్తారు). | 3, 4 |
| 12 | 10.1.2 | అక్షరాల హల్లుల విభజన చేస్తారు. (పద ధ్వనులను గుర్తిస్తారు). | 4, 5, 6, 7, 9 |
| | 10.2.2 | విరామ చిహ్నలు సరియైన విధంగా ఉపయోగిస్తారు. (పూర్ణ బిందువు, ప్రశ్నార్థకం) | 57, 58, 66 |
| 13 | 10.3.2 | అనేకాక్షర పదాలను (ద్విత్వ, సంయుక్తాక్షరాలు గలవి) మరియు అర్థరహిత పదాలను తప్పులు లేకుండా చదువుతారు. | 13, 14, 18, 19, 20, 21, 24, 25, 26, 29, 30, 31, 32, 36, 37, 41, 42, 44, 45, 46, 48, 49, 50, 54, 79 |
| 14 | 10.4 | చిన్న పరిచ్చేదాల పఠనం సరైన ఉచ్చారణ, విరామ చిహ్నలు మరియు స్వరంలోని హెచ్చు తగ్గులతో (ఆరోహ-అవరోహణలతో) పాటు తప్పులు లేకుండా చేస్తారు. | 18, 23, 37, 45, 56 |
| 15 | 10.5 | దృశ్య అంశాల కంటే కొంచెం ఎక్కువ రాత అంశాలు గల పుస్తకాలను స్వతంత్రంగా చదవడం ప్రారంభిస్తారు. | 10, 11, 18, 23, 37, 45, 59, 73, 80 |
| 16 | 10.5.2 | కథలోని కథాంశం, పాత్రలు మరియు క్రమం గుర్తించి, రచయిత దృష్టి కోణాన్ని దృష్టిలో ఉంచుకొని చదువుతారు. | 12, 39, 55, 56, 59 |

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 17 | 10.6 | చిన్న గేయాన్ని చదివి కవి యొక్క ఊహను అంచనా వేస్తారు. | 27, 62 |
| 18 | 10.7 | చిన్న చిన్న వార్తలు అదేవిధంగా ప్రచురింపబడిన సాహిత్యం చదివి అందులోని విషయమును స్పష్టం చేస్తారు. | 10, 39, 54, 58, 60, 68, 73 |
| 19 | 10.8.1 | చిత్రాల ఆధారంగా వర్ణన సొంత భాషలో రాస్తారు. బొమ్మల పుస్తకాల నుండి అంచనాల ఆధారంగా కథలు రాస్తారు. | 62, 71, 72 |
| 20 | 10.8.2 | చిన్న చిన్న వాక్యాల ఉక్తలేఖనం రాస్తారు. సంఘటన లేదా అనుభవం గురించి రాస్తారు. ఊహించి రెండు పాత్రల మధ్య సంభాషణ 5 వాక్యాలలో రాస్తారు. | 12, 14, 40, 63, 67, 72, 76, 77, 79 |
| 21 | 10.8.3 | బొమ్మలను క్రమంలో ఏర్పాటు చేసి వాటితో పాటు చిన్న చిన్న వాక్యాలను తప్పులు లేకుండా రాస్తారు. | 28, 33 |
| 22 | 10.8.5 | సంఘటన, అనుభవం వర్ణన చేస్తూ చిన్న చిన్న వాక్యాలు రాస్తారు. | 40, 67 |
| 23 | 10.9 | పుస్తకాలపై ఇష్టాన్ని చూపి వాస్తవ మరియు ఊహాత్మక రెండు రకాల పుస్తకాలను చదువుతారు. | 38, 73 |
| 24 | 10.9.2 | పాఠశాలగ్రంథాలయంలోని పుస్తకాలను సంరక్షిస్తూ క్రమబద్ధంగా పెడతారు. | 73 |

**ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.....**

విద్యార్థులు ఒకటవ తరగతిలో వర్ణమాలలోని అక్షరాలను మరియు గుణింతాలను కృత్యాధార ప్రక్రియను క్షుణ్ణంగా నేర్చుకున్నారు. ఒకటవ తరగతిలో నేర్చిన అచ్చులు, హల్లులు, గుణింతాల పునర్విమర్శ కొరకు మొదటి ఐదు పుటలు కేటాయింపబడినవి. భాషాధ్యయనానికి పునాది అయిన ఈ పునర్విమర్శ అత్యంత ఆవశ్యకము. కావున వీటి ఆధారంగా పిల్లలు ఉత్సాహంగా పాల్గొనే విధంగా మరికొన్ని కృత్యాలను తమ సృజనశీలతతో రూపొందించుకొని బోధించాలి.

పాఠ్య పుస్తకములో విషయ సూచికకు ముందు ఇచ్చిన పట్టికను గమనించండి. పాఠ్యప్రణాళిక లక్ష్యాలు (కరికులర్ గోల్స్)ను సాధించుటకుగాను అధ్యయన సాధనాలను ఉపయోగించి అధ్యయన అనుభవాల ద్వారా విద్యార్థులలో కలుగవలసిన అధ్యయన ఫలితాలు ఏయే పుటలలోని అంశాల ఆధారంగా ప్రాప్తింపజేయవచ్చునో పరిశీలించండి. పాఠ్యపుస్తకంలోని పాఠాలు, గేయాలు, పద్యాలు, కథలు, అభ్యాసాలు, కృత్యాలు, చిత్రాలు, భాషా క్రీడలు మొదలగునవన్నియు విద్యార్థులకు అందవలసిన ఆయా భాష అధ్యయన ఫలితాలు ప్రాప్తించుట కొరకు ఉద్దేశింపబడి ఎన్నుకొనుట జరిగినది. కావున ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వీటి ఆధారంగా తమ సక్రియ సహభాగం, సహకార్యాల ద్వారా విద్యార్థులకు భాషాపరమైన జ్ఞానాన్ని మెలకువలను నేర్పవలెను.

గమనిక : **దృష్టిలోపంగల పిల్లలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చదివి వివరించాలి. జవాబులు చెప్పుటకు సహాయపడాలి.**

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల అధ్యయన అధ్యాపన ప్రక్రియలో సంకేత భాష (Sign language) మరియు ఇతర అదనపు అధ్యాయన శాస్త్ర పద్ధతులనుయోగించవలెను. ప్రత్యేకావసరాలుగల విద్యార్థులకు సాధ్యమగు పద్ధతిలో వ్యక్తరచుటకు అవకాశం కల్పించాలి.

# విషయ సూచిక


1. మన దేశం ........................................ 1
2. కప్ప-కొంగ కథ చెబుతా ........................ 2
- అచ్చుల పాట, హల్లుల పాట, పదాలు చదువుదాం - రాద్దాం, చిత్ర సంభాషణ..3-7
  - బెలగావ్ భీమేశ్వరరావు
3. నా చెక్క గుఱ్ఱం ................................ 8
4. ఏనుగు సాయం.............................. 10
- గ-చ వత్తులు ................................ 13
5. కలిసిమెలిసి ఆడిరి........................... 15
  - రెడ్డి రాఘవయ్య
- జ-ట వత్తులు................................ 17
- డ-ద వత్తులు................................ 20
6. చెండు చెండు................................ 22
- ప-బ వత్తులు ................................ 24
7. గులాబీ మొక్కకు ధన్యవాదాలు.............. 27
- ణ, శ, ష, స, ళ వత్తులు.................... 29
8. బస్సు నియమాలు............................ 31
- క-త వత్తులు ................................ 32
9. కాలాలు........................................ 34
- న-మ వత్తులు ................................ 36
10. చెలిమి ........................................ 38
11. తమాషా కథ ................................ 39
- య-ర వత్తులు ................................ 41
12. చివరికి ఏమైందో.... ........................ 43
- ల-వ వత్తులు ................................ 44
13. నీతి పద్యాలు................................ 47
14. సంయుక్తాక్షరాలు ............................ 48
15. భేష్! అని పొగడాలి ........................ 51
  - కయ్యూరు బాలసుబ్రమణ్యం
16. మా ఊరి సంత. .............................. 53
17. అనగనగ ...................................... 55
18. తాతయ్య ఊరిలో ఒక రోజు... .............. 58
19. పద్య కథలు ................................ 60
  – బొడ్డు శంకర్
20. చిలకమ్మ పలుకులు ........................ 64
21. తెలివిగల తాబేలు............................ 68
22. తాడు గ్రంథాలయం ........................ 73
23. పుణె సందర్శనం ............................ 74
24. సరదా సరదా డిజిటల్ తరగతి.............. 76

# 1. మన దేశం

● విందాం - అభినయిస్తూ పాడుదాం.





భారతదేశం మన దేశం
బంగరుభూమి మన దేశం

భాషలు మతాలు ఎన్నున్నా
భావన మాత్రం ఒకటేలే

స్నేహభావనను చేబూని
కలిసికట్టుగా అడుగేద్దాం

నేను నువ్వు చదివేద్దాం
అందరినీ చదివించేద్దాం

భావి భారత పౌరులమై
దేశ ప్రగతిని సాధిద్దాం.



**ఉపాధ్యాయ సూచన :** గేయానికి సరియైన బాణీని కూర్చి విద్యార్థులతో రాగయుక్తంగా పాడించండి. దానిని రికార్డు చేసి వినిపించి పునరావృతం చేయించండి. గేయం వారికి నచ్చిందా? ఎందుకు నచ్చింది? అనే విషయాన్ని అనౌపచారికంగా అడిగి తెలుసుకోండి.

# 2. కప్ప-కొంగ కథ చెబుతా

● చిత్రాలను చూస్తా. కథ చెబుతా.



● మాట్లాడుకుందాం : చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయి. ఈ కథ మీకు నచ్చిందా? ఎందుకు నచ్చింది.




# అచ్చుల పాట




అ ఆ ఇ ఈ అందాము
అందంగా రాద్దాము
ఉ ఊ ఋ ౠ అందాము
ఉల్లాసంగా ఉందాము
ఎ ఏ ఐ అందాము
ఎగిరే చిలుకలు అవుదాము
ఒ ఓ ఔ అందాము
ఒజ్జకు దండం పెడదాము
అం అః అందాము
అందర మొకటై ఉందాము

- అచ్చులను గుర్తిస్తా. గుండ్రం చుడతా.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క | ఏ | డ | ఈ | థ | ఆ | ఓ | ట |
| ప | ద | ఐ | గ | ఇ | బ | ఒ | జ |

- అచ్చులతో మొదలయ్యే పదాలు రాస్తా.

ఈగ ________ ________ ________ ________

ఉపాధ్యాయ సూచన : పుట '2' నుండి '6' ఒకటవ తరగతిలో నేర్పిన అచ్చులు, హల్లుల పునర్విమర్శ కొరకు ఉద్దేశింపబడినవి. కావున పిల్లలతో వివిధ కృత్యాలు, పాటల ద్వారా ఉత్సాహపూరితమైన పునర్విమర్శ అభ్యాసాలను చేయించాలి.

విద్యార్థులకు సూచన : గేయంలో మీకు ఏ వాక్యం నచ్చింది.




# హల్లుల పాట

క ఖ గ ఘ ఙ రాద్దాము
కథలను చక్కగ విందాము
చ ఛ జ ఝ ఞ రాద్దాము
చక చక పనులు చేద్దాము
ట ఠ డ ఢ ణ రాసి
టమాట పండును తిందాము
త థ ద ధ న రాసి
తాత గారి ఇంటికి వెళ్దాము
ప ఫ బ భ మ రాసి
పలక బలపం తెద్దాము
య ర ల వ రాద్దాము
యవల జావ తాగెదము
శ ష స హ ళ రాద్దాము
శకటమునెక్కి వెళదాము
బండి ఱ రాద్దాము
గుజ్జుపుస్వారీ చేద్దాము.









- హల్లులకు గుండ్రం చుడతా.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| క | ఏ | డ | ఈ | త | ఆ | ఢ | ట | |
| ఓ | ప | ద | ఐ | గ | ఇ | బ | ఒ | జ |

- హల్లులతో మొదలయ్యే పదాలు రాస్తా.

జడ

______ ______ ______ ______

ఉపాధ్యాయ సూచన : సీసా మూతలు/అట్టముక్కలపై అక్షరాలు వ్రాయండి. పదాలు తయారు చేసే ఆట ఆడించండి. పునర్విమర్శ గావించండి.




# పదాలు చదువుదాం - రాద్దాం

(అచ్చులు, హల్లుల పదధ్వనులను గుర్తిస్తాం)

| | | | | |
|---|---|---|---|---|
| అరక | ఆట | ఇల | ఈగ | ఉడత |
| ఊడ | ఎర | ఏతం | ఒర | ఓడ |
| ఔషధం | అందలం | కలం | ఖరం | చదర |
| ఛగల | జడ | ఝషం | కంఠం | కడవ |
| ఢంక | గణగణ | తలగడ | దవడ | ధనం |
| నయనం | పనస | ఫలం | బరమ | భవనం |
| మర | యంత్రం | రథం | లవంగం | వడ |
| శంఖం | సరం | హంస | దళం | ఱంపం |

# చిత్ర సంభాషణ

మరల ఓసారి
గుర్తుచేసుకుందామా!

- చిత్రం గురించి సంభాషిద్దాం. బొమ్మల పేర్లు రాద్దాం.



| | |
|---|---|
| బ | |
| ా | |
| ప | |
| క | |
| ు | |
| రా | |
| ల | |

ఉపాధ్యాయ సూచన : పద ధ్వనులను గుర్తించే అభ్యాసం చేయించండి.



| |
|---|
| ు |
| ూ |
| ృ |
| ె |
| ే |
| ై |
| ం |
| ః అంతఃపురం |

# 3. నా చెక్క గుఱ్ఱం

- అభినయంతో పాడుదాం

టక్ టక్ గుఱ్ఱం - డెక్కల గుఱ్ఱం

చల్ చల్ గుఱ్ఱం - చలాకి గుఱ్ఱం

రయ్ రయ్ గుఱ్ఱం-రంగుల గుఱ్ఱం

ఘల్ ఘల్ గుఱ్ఱం - గజ్జల గుఱ్ఱం

నా మంచి గుఱ్ఱం-నా చెక్క గుఱ్ఱం

గుర్రపు స్వారీ చేసేద్దాం.

కొండలు కోనలు తిరిగేద్దాం!





- మాట్లాడుకుందాం

1. గేయంలో నీకు ఏమి నచ్చింది?
2. గేయంలో పిల్లలు ఏమన్నారు?
3. నీవు చెక్క గుఱ్ఱం ఊగావా?

**ఉపాధ్యాయ సూచన :** పొల్లు అక్షరాలు నేర్పుటకు ముందు వినికిడితో గుర్తించుటకు గేయాన్ని లయబద్ధంగా పలుమార్లు అభినయంతో పాడునట్లు ప్రోత్సహించండి.

## ఇవి చేద్దాం

- చిత్రాలు చూద్దాం - పదాలు పలుకుదాం.




- వలయంలోని అక్షరాలతో ఖాళీలు పూరిస్తా. చదువుతా. రాస్తా.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: | ద్ | నిజామాబాద్ | అలహాబాద్ | అహమదాబాద్ |
| | ష్ | మహే____ | రమే____ | సతీ____ |
| | య్ | ఉద____ | విన____ | అజ____ |
| | ర్ | సోలాపూ____ | బిజాపూ____ | అమృత్‌స____ |

- ఖాళీలను పూరిస్తా. కలిపి చదువుతా.

ఉదా: క్ + అ → క

చ్ + ఇ → ____

ట్ + ____ → టు

ప్ + ఐ → ____

# 4. ఏనుగు సాయం

- కథను చదువుదాం - కథ చెబుతాం

అనగనగా ఒక అడవి.
అడవిలోన ఒక కాలువ.
దాని సమీపంలో నాలుగు





కుందేటి కూనలు.
అవి ఆడుకొనుచుండెను.
అచటి పొదలోని తోడేలు
కూనలను చూచింది.



కూనలు తోడేలును చూసి
ఆటను ఆపాయి.
భయంతో ముందుకు
పరుగులుతీశాయి.

కాలువనీటిలోని
ఏనుగు చెంతకు చేరాయి.
ఏనుగు తోడేలును గమనించింది.




**ఉపాధ్యాయ సూచన :** ● పిల్లలకు జంతువుల ముఖ తొడుగులు (మాస్కులు) వేసి కథాంశం, పాత్రలు, సంఘటనలను గుర్తించి, రచయిత దృష్టి కోణంలో కథను నాటకీకరణ చేయించండి. ● చిట్టి చిట్టి కథలు వ్రాసేలా ప్రోత్సహించండి. ● మరి కొన్ని చిత్ర కథల పుస్తకాలు చదివించండి.

## ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1. కథలో ఏ ఏ జంతువులు ఉన్నాయి?
2. కుందేటి కూనలు ఎక్కడ ఆడుతున్నాయి?
3. కూనలకు ఎవరు సహాయం చేశారు?
4. నీవు ఎవరికైనా సహాయం చేశావా?
5. నీకు ఎవరైనా సహాయం చేస్తే ఏమంటావు?
6. కథలోని నీతి ఏమిటి?

**పదాల ఖజానా**

ఉపాధ్యాయుల సహాయంతో కొత్తపదాలు తెలుసుకుందాం

- గమనించింది.
- పరుగులంకించుకుంది

- **కథలోని వాక్యాలకు వరుస సంఖ్య వేస్తా. కథ రాస్తా.**

- అడవిలో నాలుగు కుందేటి కూనలు ఆడుతుండెను. ☐
- ఏనుగు కూనలకు తొండము అందించింది. ☐
- కూనలు తోడేలును చూసి ఏనుగు చెంతకు చేరాయి. ☐
- పొదలోని తోడేలు కుందేటి కూనలను చూచింది. ☐

- **పదాలు జోడిద్దాం. గొలుసు ఆట ఆడదాం - ఆనందిద్దాం.**

ఉదా:




దేశం

.....................................

.....................................

.....................................

.....................................

# గ-చ వత్తులు

## 'గ' వత్తండి 'గ' వత్తు - గులాబి మొగ్గలో 'గ' వత్తు




అతడు ముగ్గము పై చీర నేసెను.

తాత బిగ్గరగా దగ్గి అలసిపోయెను.

అగ్గితో బొగ్గులు వెలిగించెదరు.

## 'చ' వత్తండి 'చ' వత్తు - పుచ్చకాయలో 'చ' వత్తు

పచ్చి మామిడికాయ పచ్చడి.

మచ్చల ఆవు పచ్చిక మేసెను.

పచ్చని రంగు కుచ్చుల టోపీ.




**ఉపాధ్యాయ సూచన :** మరిన్ని సారూప్య ద్విత్వాలు (హల్లులను పోలిన వత్తులు) గల పదాలను విద్యార్థులు స్వయంగా చెప్పడానికి అవకాశం ఇవ్వండి. వాటిని వాక్యాలలో ఉపయోగించునట్లు చూడండి. ఈ సూచనను మిగితా అన్ని ద్విత్వాలకు అన్వయించుకోండి.

# ఇవి చేద్దాం



ఆమె ఇంటి ముందు ముగ్గు వేసింది.



ఉదా: ముగ్గు



మ___ము



రంగుల బు___

- చదువుతూ రాస్తా.

ఇంటిదగ్గర ముగ్గురు ముగ్గులు వేశారు.

- దాగిన పదాలు గుర్తించి రాస్తా.




ఉదా: పెచ్చులు ______ ______

______ ______ ______

- చదువుతూ రాస్తా.

మచ్చల ఆవు పచ్చిక మేసెను.

పచ్చ పచ్చని ఆకుల నడుమ పచ్చని చిలుక.



అమల జడ కుచ్చులు వేసుకుంది.

# 5. కలిసిమెలిసి ఆడిరి

- విందాం - అభినయిస్తూ పాడుదాం.



చిట్టి చిట్టి బుతడలు
బంక మట్టి తెచ్చిరి
చెట్టు కింద వేసిరి.

చిట్టి చిట్టి చేతులతో
మట్టి బొమ్మలు చేసిరి
పిడతలన్ని చక్కగా
గాలికార బెట్టిరి.

బొమ్మరిల్లు కట్టిరి
బొమ్మరిల్లు చుట్టును
చిట్టి చిట్టి రెమ్మలు
గడ్డిపూల గుత్తులు
చక్కగాను పెట్టిరి.



కలిసిమెలిసి ఆడిరి
కేరింతలు కొట్టిరి.



ఉపాధ్యాయ సూచన : • పిల్లలు మట్టితో వారికి నచ్చిన పిడతలు/గురుగులు తయారుచేయునట్లు ప్రోత్సహించండి. చేసిన వాటిని పఠన మూలలో ప్రదర్శింపజేయండి. • గేయాన్ని కథలాగా చెప్పించండి. • ప్రాసపదాలలో చిన్న చిన్న కవితలు తయారు చేయించండి.

## ఇవి చేద్దాం

● మాట్లాడుకుందాం

1. మీరు ఎప్పుడైనా మట్టితో లేదా క్లే తో ఆడుకున్నారా?
2. మట్టి పిడతలు అంటే గురుగులు.
   మీరు గురుగులు చేశారా?
3. గేయంలో బొమ్మరిల్లు చుట్టూ ఏమి పెట్టారు?
4. మీరైతే బొమ్మరిల్లును వేటితో అలంకరిస్తారు?
5. బొమ్మరిల్లు అలంకరించాక పిల్లలు ఏమి చేశారు?

● ప్రాసపదాలు చదువుదాం.

చిట్టి - మట్టి
వేసిరి - చేసిరి
కట్టిరి - పెట్టిరి

● చిత్రాన్ని చూద్దాం - సంభాషిద్దాం.



## నా బుగ్గ కథ (కృత్యం)

● చిత్రాలను చూసి కథను చెబుతా



# జ-ట వత్తులు

'జ' వత్తండి 'జ' వత్తు - మిరపబజ్జీలో 'జ' వత్తు.




బుజ్జి బజ్జీలు తినెను.

పెరుగు చిలికి మజ్జిగ చేశారు.

సజ్జ చేనులో బుజ్జి మేక.

'ట' వత్తండి 'ట' వత్తు - కోడిపెట్టలో 'ట' వత్తు.

ఊరిలోన చెరువు
చెరువు గట్టున చెట్టు.

చెట్టు మీద పిట్ట
పిట్ట కట్టె గూడు.

చెట్టు కింద చీమ
చీమ పెట్టె పుట్ట.



# ఇవి చేద్దాం

బుజ్జి చేతిలో పూలసజ్జ.



- చిత్రాల సహాయంతో ఖాళీలను పూరిస్తా. పదాలురాస్తా.

ఉదా:



గుజ్జు : మామిడి గుజ్జు



బ___ : ________



బె___ము : ________

- చిత్రాన్ని పదంతో జతపరుస్తా.



గూడు



పట్టాలు



పుట్ట

పూర్తి పదం రాస్తా.

________________

________________

________________

- సరియైన అక్షరంతో ఖాళీలు పూరిస్తా.

ఉదా:చెట్టు మీద పిట్ట (ట్ట, ట్టు)

ఉ___మీద రొ___ల మూట (ట్టె, ట్టి)



చూసి చదువుతా.

ఉట్టిమీద మట్టి కుండ ఉండెను.

ఆ కుండలోని నవనీతంను గోపాలుడు అందుకొనెను.

దానిని గోపాలురతో పంచుకొనెను.

అందరూ సంతషించిరి.

● చిత్రాన్ని చూస్తా - పదాన్ని సరిచేసి రాస్తా.

ఉదా:

 లు జ్జె గ గజ్జెలు

 ట్టే లు పొ ______________

 క చ్చు పి ______________

 ము గ్గ మ ______________

● చిత్రాల సహాయంతో వాక్యాన్ని చదువుతా రాస్తా.

ఉదా: పాప చేతిలో పూల  : పాప చేతిలో పూలసజ్జ

బాబు  లో గాలిఊదాడు : ..................................................

గట్టు మీద వేప  ..................................................

గచ్చుపై  గెంతులు వేసింది ..................................................

● వింటాం - రాద్దాం :

జడకుచ్చులు | రంగులముగ్గు | పిట్టగూడు | సజ్జకంకి

ఉగ్గుపాలు | పచ్చికబయలు | మజ్జిగపులుసు | వెదురుబుట్ట

ఉపాధ్యాయ సూచన : వింటాం-రాద్దాం అనే శీర్షిక పుస్తకములో పలుచోట్ల ఇవ్వబడింది. అది ఉపాధ్యాయులు పిల్లలతో ఉక్తలేఖనం (డిక్టేషన్) చేయించుట కొరకు ఉద్దేశింపబడింది అని గమనించగలరు.

# డ-ద వత్తులు

‘డ’ వత్తండి ‘డ’ వత్తు - కందగడ్డలో ‘డ’ వత్తు.




నది ఒడ్డున తెడ్డు పడవ.

గొడ్డు గడ్డి తినెను.

బుడ్డోడి చేతిలో బూందీ లడ్డు.

‘ద’ వత్తండి ‘ద’ వత్తు - గోరుముద్దలో ‘ద’ వత్తు.




పెద్దల మాట చద్ది మూట.

చద్దిలోకి ఆవకాయ బద్ద.

మిద్దె మీద మద్దెల దరువు.

## ఇవి చేద్దాం

● జతపరుస్తా.













ఎద్దు

అద్దం

గద్ద

మద్దెల

ముద్దబంతి

బొద్దింక



అద్దం ముందు ముద్దుల పాప
పెద్ద తిలకం దిద్దుకుంది.



పాప నడుముకు బంగారు వడ్డాణం.

కింది అక్షరాలను కలిపి పదాలు చదువుదాం. రాద్దాం.




ఉదా: గొడ్డలి

1. ....................................

2. ....................................

3. ....................................

# 6. చెండు చెండు

● వంతుల వారిగా పాడుదాం - అభినయిద్దాం.

 చెండు చెండు — పూలచెండు 

 ఏమి పూలు ? — మల్లెపూలు 

 ఏమి మల్లె ? — గుండుమల్లె 

 ఏమి గుండు ? — రుబ్బు గుండు 

 ఏమి రుబ్బు ? — పిండి రుబ్బు 

 ఏమి పిండి ? — జొన్న పిండి 

 ఏమి జొన్న ? — పచ్చ జొన్న 

 ఏమి పచ్చ ? — ఆకు పచ్చ 

 ఏమి ఆకు ? — మామిడాకు 

ఉపాధ్యాయ సూచన : గేయ విశేషం : ప్రతి ప్రశ్నకో జవాబు - ప్రతి జవాబుకు ఒక ప్రశ్న అనే విధంగా సాగింది. కావున ఇద్దరేసి విద్యార్థులను జతలుగా చేసి ఒకరు ప్రశ్న - మరొకరు జవాబు ఈ విధంగా గేయాన్ని లయబద్ధంగా, అభినయంతో పాడించాలి.

● ఇటువంటి గేయాలను దృశ్యశ్రవణ మాధ్యమాల ద్వారా వినిపించండి. పాడించండి.

## ఇవి చేద్దాం

### ● మాట్లాడుకుందాం

1. ఈ ప్రశ్న-జవాబుల పాట మీకు ఎలా అనిపించింది?
2. మీకు తెలిసిన పూల పేర్లు చెప్పండి.
3. మీరు రుబ్బురోలు గుండు చూశారా?
4. మీ ఇంట్లో పిండిని ఎలా రుబ్బుతారు?

### ● కింది పాటలు పాడుతా.

మామిడి కాయలు
ఆకుపచ్చ
పండాయంటే పసుపుపచ్చ
పచ్చిదైనా, పండుదైనా
ఏది అయినా మజా!
మజా!

### ● సొంతగా పాటలు రాస్తా.

........................................

### ● భాషాగమ్మత్తు :

#### చెప్పుకోండి చూద్దాం

నాలుగు కాళ్ళున్నాయి... కానీ
జంతువును కాను.
రెండు చేతులు ఉన్నాయి... కానీ
మనిషిని కాను.
మరి నేనెవరిని ?

అందరూ తినడానికి
నన్ను కొనుక్కుంటారు
కానీ నన్ను తినరు.
నేనెవరినో చెప్పుకోండి చూద్దాం?

సమాధానాలు : కుర్చీ, పళ్ళెము.

### చూసి చదువుతా.



మా పెరటి అరటి చెట్టు గెలవేసింది.గెల ముదిరాక కోసి మాగబెట్టాము. పండాయా లేదా అని రోజు ఉత్సాహంగా చూసే వాళ్ళం. ఈరోజు ఆరు అరటి పండ్లు పసుపుపచ్చగా పండాయి. అమ్మకు రెండు, నాన్నకు రెండు ఇచ్చాను. చెల్లి, నేను చెరి ఒక పండు తీసుకున్నాము. అందరం కలిసి తియ్య తీయని అరటి పండ్లు ఆనందంగా తిన్నాము. అరటిపండు ఆరోగ్యానికి చాలా మంచిది.

# ప-బ వత్తులు

'ప' వత్తండి 'ప' వత్తు - వరికుప్పలో 'ప' వత్తు.

ఎప్పటి పని అప్పుడే చేయాలి.
గొప్పలు చెప్పకు తిప్పలు తప్పవు.




ఉప్పు కప్పురముల పోలిక ఒకటే.
కానీ వాటి రుచులు వేరు వేరు.

'బ' వత్తండి 'బ' వత్తు - రంగురిబ్బనులో 'బ' వత్తు




అబ్బాయి డబ్బాలో డబ్బులు వేశాడు.

సిబ్బిలో కొబ్బరికాయ.

● సరియైన పదాలతో ఖాళీలను పూరిస్తా.

ఉదా: చప్పుడు చేసే డప్పు (పప్పు/డప్పు)

1) గొప్పలు ................ (తప్పకు/చెప్పకు)

2) ఉప్పులేని .................. (ఒప్పు/పప్పు)

3) దుప్పటి ............... కొనెను (తప్పు/కప్పు)



దుప్పికి దప్పిక వేసి నీరు తాగెను.
చెరువులో కప్ప బెకబెకలాడెను.



అబ్బాయి సబ్బు నీటితో బుడగలు ఊదాడు.

● గడులలోని అక్షరాలతో అర్థవంతమైన పదాలు రాస్తా.




ఉదా:సబ్బు

1. .......................

2. .......................

3. .......................

● బొమ్మలకు బదులు పదాలతో వాక్యాలు రాస్తా.

ఉదా: సిబ్బిలో  = సిబ్బిలో కొబ్బరికాయ.

1. అబ్బాయి  ని చూశాడు = అబ్బాయి ........... ని చూశాడు.

2. రమ  వేసుకుంది = రమ ............ వేసుకుంది.

3. బిడ్డ చేతిలో  = బిడ్డ చేతిలో ..................

4. పాప  లో చూసుకుంది = పాప .................. లో చూసుకుంది.

5.  బెకబెకలాడును = ..................... బెకబెకలాడును.

● సరైన అక్షరంతో ఖాళీలను పూరిస్తా.

1) అ____డం (ప్పు/ప్ప)

2) సు____లు (బ్బ/బ్బు)

3) దు____లు (ద్దు/ద్ది)

4) బు____డు (డ్డి/డ్డో)

● అర్థవంతమైన పదాలు రాస్తా.




ఉదా: అబ్బా!

1) ................

2) ................

3) ................

● విందాం - రాద్దాం.

సబ్బు డబ్బు రుబ్బురోలు ఒడ్డు కప్ప గబ్బిలం

# 7. గులాబీ మొక్కకు ధన్యవాదాలు

● విందాం - బిగ్గరగా పాడుదాం.



ఆదివారం నేను
ఒక మొక్క కొన్నాను.
గులాబీ మొక్క కొన్నాను.



సోమవారం దానికో
మొగ్గను చూశాను.
చిట్టి మొగ్గను చూశాను.

మంగళవారం ఆ మొగ్గ
పెరగడం చూశాను.
చక్కగా పెరగడం చూశాను.



బుధవారం మొగ్గ
విచ్చుకొనగా చూశాను.
కాస్త విచ్చుకొనగా చూశాను.

గురువారం అది
పూయడం చూశాను.
పువ్వుగా పూయడం చూశాను.



శుక్రవారం దాని
అందాన్ని చూశాను.
చూస్తూనే ఉన్నాను.



శనివారం దాన్ని
అమ్మకిచ్చాను.
జడలో పెట్టుకోమన్నాను.

అమ్మనాకు ముద్దిస్తే మురిసిపోయాను.
గులాబీ మొక్కకు ధన్యవాదాలన్నాను.







# ఇవి చేద్దాం

● మాట్లాడుకుందాం.

1. ఆదివారం పాప ఏమి కొన్నది?
2. మీరు ఏయే మొక్కలు పెంచుతున్నారు?
3. ధన్యవాదాలు మనం ఎప్పుడు చెప్పుతాము?
4. పూల ఉపయోగాలు చెప్పండి.
5. పాప గులాబీకి ధన్యవాదాలని ఎందుకు అన్నది?

● చిలుక బొమ్మగీద్దాం.

చిలుక గురించి మిత్రులతో సంభాషిద్దాం.

ఉదా: నేను ఒక చిలుకను చూశాను.....

## ఒకటి - ఒకటి కంటే ఎక్కువ

 గులాబీ - గులాబీలు 

 బాతు - బాతులు 

 మొగ్గ - మొగ్గలు 

 ఆకు - ఆకులు 

● కింది పరిచ్ఛేదంలో సరియైన వారం పేర్లను రాస్తా. చదువుతా.

మేము రేపు ఆదివారం మా ఊరికి బయలు దేరుతాము. మరుసటి రోజు సోమవారం నాడు మా ఊరు చేరుకుంటాము. ఊరిలో ............ మరియు ............... రెండు రోజులు ఉంటాం. మరుసటి రోజు ............ నాడు బాబాయి ఇంటికి వెళతాము. తర్వాత రోజు అనగా ............ రోజు బయలుదేరి శనివారం నాడు మా ఊరు తిరిగి చేరుకుంటాము. అని నాన్న మా ప్రయాణ ప్రణాళిక తయారు చేశారు.

## ఒక మొక్క కథ (కృత్యం)

● చిత్రాలకు క్రమసంఖ్య వేస్తా. వాక్యాలు రాస్తా



# ణ, శ, ష, స, ళ వత్తులు

'ణ' వత్తండి 'ణ' వత్తు – దణ్ణం పదంలో 'ణ' వత్తు

ణ–్ణ



దణ్ణం

గురువుకు దణ్ణం పెడతారు.

'శ' వత్తండి 'శ' వత్తు–దుశ్శాసనుడి పేరులో 'శ' వత్తు

శ – ్శ



దుశ్శాసనుడు

దుశ్శాసనుడు దుస్సల సోదరుడు.

'ష' వత్తండి 'ష' వత్తు – ఆయుష్షులో 'ష' వత్తు

ష – ్ష



ఆయుష్షు

ఆయుష్షు అంటే జీవించే కాలం.

'స' వత్తండి 'స' వత్తు – ఋషి తపస్సులో 'స' వత్తు

స – ్స



తపస్సు

ఋషి తపస్సు

'ళ' వత్తండి 'ళ' వత్తు – తలుపు గొళ్ళెంలో 'ళ' వత్తు

ళ – ్ళ



పళ్ళెం

గోళ్ళను పొడవుగా పెంచిన అందులో

మురికి చేరగలదు.

తలుపు గొళ్ళెం

గుళ్ళో పెళ్ళికి

ఊళ్ళో వాళ్ళంతా

వెళ్ళారు.

# ఇవి చేద్దాం

- **ఖాళీలను సరియైన అక్షరముతో పూరిస్తా. పదాలు రాస్తా.**

ఉదా: ని శ్చే షం (శ్చే, శ్శ)

1. ని ...... క (శ్చం, శ్శం)   2. దు ...... సనుడు (శ్శి, శ్శా)   3. దు ....... ఖుడు (శ్శి, శ్శీ)

- **మధ్యలో ఉన్న అక్షరాన్ని కలుపుతూ పదాలు రాస్తా.**




ఉదా: నీళ్ళు

1) ................

2) ................

3) ................

4) ................




ఉదా: సరస్సు

1) ................

2) ................

3) ................

4) ................

5) ................

- **పాట పాడుదాం – ఆట ఆడుదాం.**

రింగు రింగు బిళ్ళ
రూపాయంత బిళ్ళ
రయ్ రయ్ తిరిగే బిళ్ళ
గిరగిర తిరిగే బిళ్ళ
బాలలు మెచ్చే బిళ్ళ
బల్ పసందైన బిళ్ళ



- **విందాం – రాద్దాం.**

పెళ్ళి   లెస్స   శునశ్శేపుడు   కళ్ళెం   బిళ్ళ   దణ్ణం   ఆయుష్షు

ఉపాధ్యాయ సూచన : గట్టి గుండ్రని అట్ట ముక్కలకు రంధ్రాలు చేసి దారాన్ని దూర్చి రింగురింగు బిళ్ళలు తయారు చేస్తూ పిల్లలకు చూపండి. ఆడించండి. ఇలాగే స్వయంగా తయారు చేసుకొనే ఆట వస్తువులను మీ సహాయంతో పిల్లలచే తయారు చేయించండి.

# 8. బస్సు నియమాలు

● నియమాలను తెలుసుకొందాం - పాటిద్దాం.



ఆలస్యం అయిందని పరుగెత్తరాదు.
పెందలకడనే బయలుదేరాలి.



బస్సు రాగానే తోసుకుంటూ
ఎక్కడం ప్రమాదకరం సుమా!



బస్సు ఆగిన తర్వాత
వరుస క్రమంలో బస్సు ఎక్కాలి.



బస్సులోనికి ఎక్కగానే
సీటులో కూర్చోవాలి.



బస్సు కిటికిలో నుండి తొంగి చూడరాదు.
చేతులు బయట పెట్టరాదు.

బస్సులోపల బస్సు బయటకు
చెత్తను పార వేయరాదు.



● మాట్లాడుకుందాం

1. బస్సు ప్రయాణం గురించి ప్రశ్నలు అడగండి.
2. పాఠంలోని బొమ్మల గురించి ప్రశ్నలు అడగండి.

# క-త వత్తులు

'క' వత్తండి 'క' వత్తు - మెరిసే చుక్కలో 'క' వత్తు.




అక్క ముక్కుకు చక్కని ముక్కెర.

చక్కెర కలిపిన చిక్కని పాలు.

టక్కరి నక్క నక్కి నక్కిచూసింది.

'త' వత్తండి 'త' వత్తు - పత్తి విత్తనంలో 'త' వత్తు.




నేను తాతకు ఉత్తరం రాశాను.

అత్త కత్తితో బత్తాయిలు కోసింది.

ఇత్తడి దీపంలో కొత్త వత్తులు.

# ఇవి చేద్దాం







- అంకెల ప్రకారం అక్షరాలను కలుపుదాం - గమ్మత్తు చూద్దాం.

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| కు | న | క | క్క | త్త | తో | డ |

ఉదా: 1, 4 అక్షరాలను కలిపి చదివి రాస్తా. కుక్క

1. 2, 5 అక్షరాలను కలిపి చదివి రాస్తా. ______________
2. 1, 4, 6, 3 అక్షరాలను కలిపి చదివి రాస్తా. ______________
3. 2, 5, 2, 7, 3 అక్షరాలను కలిపి చదివి రాస్తా. ______________
4. 2, 4, 6, 3 అక్షరాలను కలిపి చదివి రాస్తా. ______________

# 9. కాలాలు

కాలం కాలం - వానాకాలం
జలజల వానలు - కురిసే కాలం
గొడుగుల మడతలు - విప్పే కాలం
చెరువులు దొరువులు - నిండే కాలం
కప్పలు బెకబెక - అరిచే కాలం.





కాలం కాలం - శీతాకాలం
చలి చలి గాలులు - వీచే కాలం
గజగజ జనులు - వణికే కాలం
మంచుగుట్టలలో - ఆడే కాలం
తాజా కూరలు - దొరికే కాలం.

కాలం కాలం - ఎండాకాలం
భగభగ ఎండలు - మండే కాలం
వడగాలులు వడిగా - వీచే కాలం
వాగులు వంకలు ఎండే కాలం
మామిడి రసాలు - తాగే కాలం.



ఉపాధ్యాయ సూచన : గేయాన్ని పునరావృత్తం చేయించండి.
కాలాల గురించి సంభాషింపచేయండి.

## ఇవి చేద్దాం

- మాట్లాడుకుందాం.

1. నీకు ఏ కాలమంటే ఇష్టం? ఎందువలన?
2. గొడుగులను ఏయే కాలాలలో వాడుతారు? ఎందుకు?
3. ఎండాకాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
4. ఎండా కాలంలో ఏయే పండ్లు దొరుకుతాయి?
5. కాలాలు ఎన్ని? అవి ఏవి?

- సూచనలు పాటిద్దాం.
- ఎండాకాలంలో ఎండలో ఎక్కువగా తిరగకూడదు. నీరు ఎక్కువగా తాగాలి.
- చలికాలంలో ఉన్ని దుస్తులు ధరించాలి. లేకుంటే ఆరోగ్యం చెడుతుంది.

- సరైన పదాన్ని ఎన్నుకొని ఖాళీలను పూరించండి.

(జనులు, వంకలు, మడతలు, బెకబెక, ఎండలు)

ఉదా: గొడుగుల మడతలు విప్పే కాలం.

1. గజగజ ________ వణికే కాలం. 2. భగభగ ________ మండే కాలం.

3. వాగులు ________ ఎండే కాలం. 4. కప్పలు ________ అరిచేకాలం.

- కింది బొమ్మల పేర్లను చెప్పండి.

ఎండాకాలంలో ఉపయోగపడే వాటికి ఎర్రరంగు, వానాకాలంలో ఉపయోగపడే వాటికి పచ్చరంగు, చలికాలంలో ఉపయోగపడే వాటికి నీలిరంగు వేయండి.



# న-మ వత్తులు

'న' వత్తండి 'న' వత్తు - జొన్న చేనులో 'న' వత్తు.




అన్ని దానముల కన్న
అన్న దానము మిన్న.

గిన్నెలోని వెన్న
వెన్న తినెను కన్న.

'మ' వత్తండి 'మ' వత్తు - ఆట బొమ్మలో 'మ' వత్తు.




అమ్మకు అమ్మ
నాకు అమ్మమ్మ.

కమ్మ కమ్మని నిమ్మరసం.

బామ్మ చేసిన గుమ్మడి
వడియాలు.

## ఇవి చేద్దాం

- గడులలోని అక్షరాలతో పదాలు రాస్తా.




ఉదా: దున్న

________ ________

________ ________

________




ఉదా: అమ్మ

________ ________

________ ________

________

చూసి చదువుతా. జవాబులు రాస్తా.

మన్ను తింటివా? కన్నా అని యశోదమ్మ కోపపడెను. అమ్మా! విన్నది కన్నది నిజం కాదు. అని చిన్ని కన్నడు చెప్పెను. యశోదమ్మ నోటిని తెరచి చూపు అనెను. కన్నడు నోటిని తెరచి చూపెను.



ప్రశ్నలు:

1) చిన్ని కన్న ఏమి అన్నా డు?

2) ఎవరు కోపడ్డారు?

- విందాం -రాద్దాం.

గుమ్మడిపూలు, సన్నాయిమేళం, అన్నదమ్ములు, తాటికమ్మ, జున్నుపాలగిన్నె, పున్నమి వెన్నెల

# 10. చెలిమి

● చిత్రాలు చూద్దాం- కథ చెబుతాం.



● మాట్లాడుకుందాం : మీరు ఏఏ జంతువులను చూశారు? పాఠంలోని చిత్రాలలో ఏఏ జంతువులు ఉన్నాయి.

ఉపాధ్యాయ సూచన : ● పిల్లలను జట్లుగా విభజించి వారు చిత్రాల గురించి చర్చించుకుని కథ చెప్పేలా చూడండి. ● చిత్రాలను గురించి స్వేచ్ఛగా కబుర్లు చెప్పుకుంటూ సంభాషణ కొనసాగించేలా విద్యార్థులకు సహాయపడండి.

# 11. తమాషా కథ

అనగనగా  అంత ఊరు. అందులో  అంత చిన్నవాడు ఉండేవాడు. వాడు  అంత బజారుకు వెళుతున్నాడు. దారిలో  అంత వజ్రం దొరికింది. దానిని వాడు  అంత బీరువాలో పెట్టి  అంత తాళం వేశాడు. దాన్ని  అంత దొంగ చూశాడు.  అంత తాళాన్ని పగలగొట్టాడు.  అంత వజ్రాన్ని తీసుకెళ్ళాడు. దీన్ని  అంత ముసలమ్మ చూసింది.  అంత పోలీసుకు చెప్పింది. వాడు  అంత జీపులో వచ్చి  అంత దొంగను పట్టుకున్నాడు.  అంత జైలులో వేసాడు.  అంత తాళం వేసాడు.  అంత వజ్రాన్ని  అంత చిన్నోడికి ఇచ్చివేసాడు.

### మాట్లాడుకుందాం/చెప్తాం.

1. చిన్నవాడు ఎక్కడ ఉండేవాడు?
2. దొండకాయ అంత దొంగ వజ్రాన్ని ఎలా తీసుకెళ్ళాడు?
3. ముసలమ్మ ఏం చూసింది? ఏం చేసింది?
4. చిన్నవాడికి వజ్రం ఎలా దొరికింది?

### ఖాళీలను చెప్తాం.

1. చిన్నవాడికి వంకాయ అంత .................. దొరికింది.
2. తాటికాయ అంత .................. పగులగొట్టాడు.
3. పోలీసు జీడికాయ అంత .................. లో వచ్చాడు.
4. చిన్నోడు వజ్రాన్ని .................. అంత బీరువాలో పెట్టాడు.

విద్యార్థులకు సూచన : ఈ తమాషా కథను గురించి మిత్రులతో సంభాషించండి.

- చదువుతా - తెలుసుకుంటా.

## మా బుజ్జి కుక్క

ఒక రోజు మా వీధిలో ఒక బుజ్జి కుక్కను చూశాను.
అది ఆకలితో అరుస్తున్నది.
అమ్మనడిగి పాల అన్నం ఇచ్చాను.
బుజ్జికుక్క తోక ఊపుతూ ఇంటికి వచ్చింది.
నాతో బంతాట ఆడింది.







ప్రశ్నలు:

1) పాప వీధిలో దేనిని చూసింది. 2) బుజ్జికుక్కతో ఏ ఆట ఆడింది?

- నా అనుభవాలు రాస్తా.

| బడిలో ఒకరోజు | నా పుట్టిన రోజు |
|---|---|
| | |

ఉపాధ్యాయ సూచన : పదాల, వాక్యాల ఉక్తలేఖనం ఇవ్వండి.

# య-ర వత్తులు

'య' వత్తండి 'య' వత్తు - ఆవు నెయ్యిలో 'య' వత్తు.




పొయ్యిపై నెయ్యి ముంత.

కయ్యము కూడదు.

నెయ్యము చేయుము.

'ర' వత్తండి 'ర' వత్తు - చెర్రీ పండులో 'ర' వత్తు

ఊరిలో ఊడలమర్రి.

మర్రి తొర్రలో పావురం

తుర్రుమని ఎగిరింది.



# ఇవి చేద్దాం

● గళ్ళలోని అక్షరాలతో పదాలు రాస్తా.




ఉదా:నెయ్యి

1. ......................

2. ......................

3. ......................

ధన్యవాదాలు

నేను దిగుతా, ఉయ్యాల ఊగండి.



ఉయ్యాల జంపాల ఊగుదాం రారండి.



మర్రి నీడలో బర్రె, గొర్రె

● చిత్రాలను చూసి పేర్లను రాస్తా.



______________________



______________________



______________________

● వింటాం -రాద్దాం : బియ్యం, బుర్రకథ, మామయ్య, కొయ్యగుర్రం, చేతికర్ర

# 12. చివరికి ఏమైందో....

ఊహిస్తా - ముగింపు మార్చికథ చెబుతా.







తర్వాత ఏమైంది?

- చివరకు కోతులు ఏమి చేసి ఉంటాయి?
- మీకు తోచిన విధంగా ముగింపు మార్చి కథ చెప్పండి.

# ల-వ వత్తులు

‘ల’ వత్తండి ‘ల’ వత్తు - చెల్లి అల్లరిలో ‘ల’ వత్తు.




బుల్లి పాపాయికి తెల్లగౌను.        బెల్లం పాయసంలో చల్లని పాలు.

‘వ’ వత్తండి ‘వ’ వత్తు - పెరుగు బువ్వలో ‘వ’ వత్తు




అవ్వ మాట వినరా.

పాల బువ్వ తినరా.

కిలకిల నవ్వరా.

మువ్వల సవ్వడి చేయరా.

# ఇవి చేద్దాం



అవ్వ కవ్వముతో పెరుగు
చిలికెను.

నీరెండ కాసెను.
వాన కూడా కురిసెను.
హరివిల్లు విరిసెను.

● చిత్రం పేరును, పదాన్ని కలిపి కొత్త పదాలు రాస్తా.

ఉదా:  + పువ్వు = మల్లె పువ్వు

1. పిండి +  = ................................

2.  + బల్ల = ................................

3. కాలి +  = ................................

4. మజ్జిగ +  = ................................

● చదువుతా, తెలుసుకుంటా, జవాబులు రాస్తా.

ఆకాశంలో కనపడే రంగుల హరివిల్లును మీరు చూశారా? ఎండ - వాన రెండు కలిసి ఉన్నప్పుడు హరివిల్లు కనబడుతుంది. ఇందులో ఏడు రంగులు అనగా ఎరుపు, నారింజ, పసుపు, పచ్చ, నీలం, నీలిమందు రంగు, ఊదా రంగు ఏడు రంగులు కనబడతాయి.

ప్రశ్నలు: 1) హరివిల్లు ఎప్పుడు కనబడుతుంది? 2) హరివిల్లులో కనిపించే ఏడు రంగులు ఏవి?

## చిత్ర సంభాషణ చేద్దాం - చిత్రాలలోని పదాలను గుర్తిద్దాం - రాద్దాం.



ఉదా: తువ్వాయి



ఉదా: మువ్వలు

● వినడాం - రాద్దాం

మామయ్య, చెల్లాయి, తువ్వాయి, బుర్రకథ, జెర్రి

ఉపాధ్యాయ సూచన : పదాలను గుర్తించి రాయడమే కాక వాటిని సొంత వాక్యాలలో చెప్పించండి.

# 13. నీతి పద్యాలు

● పద్యాలను పాడుదాం, నేర్చుకుందాం.

కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవ సన్నిభులురా!
లలిత సుగుణజాల! తెలుగుబాల!



**అర్థము :** ఓ తెలుగు బాలా! తల్లి మనస్సుకు కష్టం కలిగించవద్దు. నాన్న పనులకు నష్టం కలిగించవద్దు. తల్లిదండ్రులు దైవంతో సమానం.

1. అమ్మకు నాన్నకు మీరు ఏయే పనులలో సహాయం చేస్తారు?
2. తల్లిదండ్రులకు నీవు ఎప్పుడెప్పుడు నమస్కరిస్తావు?



అనగననగరాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ! వినురవేమ!



**అర్థము :** పాడగా పాడగా రాగము మధురంగా అవుతుంది. మరల మరల తినుటవలన చేదైన వేపాకు కూడా తియ్యగా అనిపించును. అట్లే సాధన చేయుటవలన ఈ భూమి మీద ఎంతటి కార్యమునైనా సాధించవచ్చును.

1. చేతివ్రాత బాగా కుదరడానికి ఏమి చేస్తారు?
2. మీకు ఇష్టంలేని కూరలను తినిపించడానికి అమ్మనాన్న ఏమి చెబుతారు?

# 14. సంయుక్తాక్షరాలు

## సూర్యోదయం

తూర్పున సూర్యుడు ఉదయించెను.
కొలనులోని పద్మములు వికసించెను.
కర్షకుడు పొలము దున్నుట మొదలుపెట్టెను.
అచట ఒక తెల్లని అశ్వము తిరుగాడుచుండెను.
పిల్లలు సూర్య నమస్కారాలు చేస్తున్నారు.
సూర్య నమస్కారాలు ఆరోగ్యానికి మంచిది.



# చంద్రోదయం

అది ఒక పర్వత ప్రాంతం.
పర్వతం ప్రక్కనే ఒక పర్ణశాల. అది రాత్రి సమయం.
నక్షత్రాలు మెరుస్తున్నాయి. చంద్రుడు ఉదయించాడు.
జింకలు చెట్ల కిందకు చేరాయి. పక్షులు గూళ్ళకు చేరుకున్నాయి.



ఉపాధ్యాయ సూచన :
- సంయుక్తాక్షర పదాలను విద్యార్థులు మీతో పాటు స్పష్టముగా ఉచ్ఛరించునట్లు అభ్యాసము చేయించండి.
- విద్యార్థులు సంయుక్తాక్షరాలను గుర్తిస్తూ స్పష్టంగా చదివేలా నేర్పండి.
- ఆ పదాలను రాయటం వాటిని వాక్యాలలో ఉపయోగించటం నేర్పండి.

## ఇవి చేద్దాం

- విందాం - చదువుదాం - నేర్చుకుందాం.

| | | | | |
|---|---|---|---|---|
| కుర్చీ | ఉత్సవం | పుత్రుడు | ఉపాధ్యాయుడు | పద్యము |
| మహారాష్ట్ర | పుష్టి | ప్రాణం | దర్బారు | ప్రార్థన |
| చప్పట్లు | వార్తాపత్రిక | ఆశ్చర్యం | పట్నం | పుణ్యక్షేత్రం |

- చిత్రాలతో పదాలు జతపరుస్తా.







సూర్యుడు

చంద్రుడు

సరస్వతి

పుస్తకం

నాట్యం

కృష్ణుడు







- క్రింది వాక్యాలలో గీతగీసిన అక్షరాలకు సరియైన వత్తులు చేర్చి రాయండి.

ఉదా: నా సేహితురాలి పేరు అమల. నా స్నేహితురాలి పేరు అమల.

1. ఈ రోజు బాగా వరం కురిసింది. ..........................................................

2. పొటకాయ కూర రుచిగా ఉంది. ..........................................................

3. ఇడీ సాంబార్ బాగుంటుంది. ..........................................................

# 15. భేష్! అని పొగడాలి

క్రమ శిక్షణతో మెలగాలి.
రోజూ బడికి వెళ్ళాలి.
పాఠాలు శ్రద్ధగా చదవాలి.



మాతృభాషను ప్రేమించాలి.
పరభాషలను గౌరవించాలి.
కలిసి మెలిసి ఉండాలి.





ప్లాస్టిక్కుల వాడకం తగ్గించాలి.
చెత్తను అదుపు చేయాలి.
పరిశుభ్రతను పాటించాలి.

అన్నీ చక్కగ ఆచరించాలి.
మంచి బాలలుగా ఎదగాలి.
అందరూ భేష్! అని పొగడాలి.








విద్యార్థులకు సూచన : ● గేయం నచ్చిందా? ● ఎందుకు నచ్చింది? ● ప్రాస పదాలతో చిన్న చిన్న వాక్యాలు, గేయాలు రాయండి.

# ఇవి చేద్దాం

● మాట్లాడుకుందాం.

1. నీవు ఎవరెవరి మాట వింటావు?
2. నీకు ఏయే భాషలు తెలుసు?
3. గుడ్డసంచిని ఎందుకు వాడాలి?
4. విద్యార్థులు ఎలా మెలగాలి?
5. వేటి వాడకం తగ్గించాలి.

● ప్రాసపదాలు చదువుదాం - రాద్దాం.

మెలగాలి - చదవాలి - వెలగాలి

తగ్గించాలి - పాటించాలి - ____________

ఎదగాలి - పొగడాలి - ____________

● తెలిసిన భాషలతో పాటలు పాడుదాం.







● స్వచ్ఛతా దళం : వీధి నాటకం గురించి సంభాషించండి.

పరిశుభ్రత వైపు ఒక అడుగు



# 16. మా ఊరి సంత.



తాతగారు ఊరిలోని సంతకు బయలుదేరారు. సీత, గోపి కూడా తాతతో పాటువెళ్ళారు. సంతలో కూరగాయలు, పండ్లు, బియ్యం, బెల్లం అమ్మే దుకాణాలు ఉన్నాయి. ఆట వస్తువులు, తినుబండారాల దుకాణాలు కూడా ఉన్నాయి. తాత పిల్లల్ని రంగులరాట్నం ఎక్కించాడు. పిల్లలకి చాలా మజా వచ్చింది. గోపి విమానం బొమ్మ కావాలన్నాడు. తాత గోపికి విమానం బొమ్మ కొనిచ్చాడు. సీతకు ఆమెకు ఇష్టమైన బ్యాటు, బాల్ కొనిచ్చాడు. తాత ఇంటికి కావలసిన సామానులు కొన్నాడు. తర్వాత ముగ్గురు రిక్షా ఎక్కారు. సంతలో కొన్న మిఠాయిలు తింటూ ఇంటికి చేరారు.

- చెబుతా - రాస్తా.

1. తాతగారితో సంతకు ఎవరెవరు వెళ్ళారు? ఏమేమి కొనుకున్నారు?
2. నీవెప్పుడైనా సంతకు వెళ్ళావా? ఏమేమి చూశావు?
3. రంగులరాట్నం ఎక్కావా? నీ అనుభవం చెప్పు.

ఉపాధ్యాయ సూచన :
- సంత బొమ్మలోని ఒక్కొక్క చిత్రం గురించి పిల్లలతో మాట్లాడించండి.
- వస్తువులను కొనేటప్పుడు జరిపే లావాదేవీలను గురించి తరగతిలో కల్పిత (డమ్మీ) దుకాణాలను ఏర్పరచి నాటకీకరణ చేయించండి.

# బాలల పత్రిక చదువుదాం



## బాలవినోదిని బాలల పత్రిక

**భివండీ బాలుడిని భేష్! అన్నారు**

మధు ఏడు ఏండ్ల బాలుడు. తెలుగు పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నాడు. అతని తల్లి టైలరు. మధు తల్లిని మిగిలిన బట్ట ముక్కలతో సంచులు కుట్టి ఇవ్వమన్నాడు. వాటిని పాఠశాలలో పంచాడు. గుడ్డ సంచులు వాడమని అందరినీ ప్రోత్సహించాడు. పర్యావరణానికి తన వంతు సాయం చేశాడు. మధును అందరూ భేష్! అన్నారు. ఇదంతా పాఠం యొక్క ప్రభావం అని ఉపాధ్యాయుడు చెప్పాడు.

### గడినుడి




### బాల చిత్రకారులు



వేదాంత్
(2వ తరగతి)

# 17. అనగనగ .....

## వంతుల వారిగా గొలుసు కథ చదువుతాం.



అనగనగా ఒక ఊరు, ఆ ఊరిలో ఒక చెంచయ్య.
చెంచయ్య చేపల వేటకు వెళ్ళాడు. ఏడు చేపలు తెచ్చి ఎండబెట్టాడు.
అందులో ఒక చేప ఎండలేదు.



**చెంచయ్య** : చేపా! చేపా! ఎందుకు ఎండలేదు?

**చేప** : గడ్డిమోపు అడ్డం వచ్చింది.

**చెంచయ్య** : గడ్డిమోపా! గడ్డిమోపా! ఎందుకు అడ్డం వచ్చావు?



**గడ్డిమోపు** : ఆవు నన్ను మేయలేదు.

**చెంచయ్య** : ఆవూ! ఆవూ! ఎందుకు మేయలేదు?

**ఆవు** : పశుల కాపరి నన్ను మేపలేదు.



**చెంచయ్య** : పశుల కాపరీ! పశుల కాపరీ! ఆవునెందుకు మేపలేదు?

**పశుల కాపరి** : అవ్వ నాకు బువ్వ పెట్టలేదు.

**చెంచయ్య** : అవ్వా! అవ్వా! ఎందుకు బువ్వ పెట్టలేదు?

**అవ్వ** : బుడ్డోడు ఏడ్చాడు.



**చెంచయ్య** : బుడ్డోడా! బుడ్డోడా! ఎందుకు ఏడ్చావు?

**బుడ్డోడు** : చీమ నన్ను కుట్టింది.

**చెంచయ్య** : చీమా! చీమా! ఎందుకు కుట్టావు?

**చీమ** : నా బంగారు పుట్టలో వేలు పెడితే నేను కుట్టనా?







ఉపాధ్యాయ సూచన : కథను గురించి చర్చించి ప్రశ్నలు అడుగుటకు అవకాశమివ్వండి.

# ఇవి చేద్దాం

- మాట్లాడుకుందాం.

1. చెంచయ్య ఎక్కడికి వెళ్ళాడు? ఏమి తెచ్చాడు?
2. ఒక చేప ఎందుకు ఎండలేదు?
3. పశువుల కాపరికి అవ్వ ఎందుకు బువ్వ పెట్టలేదు?
4. చీమ ఎవరిని, ఎందుకు కుట్టింది?

- చీమ కుట్టిన బుడ్డోడి ముఖం ఎలా ఉందో గుర్తించండి.



- తరువాత ఏమి జరిగిందో నేను చెప్తా - రాస్తా.

చెంచయ్య ఏడు .............. ఎండబెట్టాడు. → ఒక చేప .............. → .............. అడ్డు వచ్చింది → ఆవు నన్ను .............. → .............. నన్ను మేపలేదు → అవ్వ నాకు .............. పెట్ట లేదు → .............. ఏడ్చాడు → .............. నన్ను కుట్టింది → నా .............. లో వేలు పెడితే నేను కుట్టనా!

- చదువుతా, తెలుసుకుంటా, జవాబులు రాస్తా.

చీమ ఆహారం వెతుకుతు గట్టుమీద పాకుతు పోతుండెను. పట్టుతప్పి జారి నీటిలో పడెను. అది చూసిన చెట్టు మీది పావురం ఒక ఆకును తెంపి నీటిలో పడవేసెను. చీమ ఆకు పైకి ఎక్కి ఒడ్డుకు చేరుకొనెను. సమయ స్ఫూర్తితో తన ప్రాణం కాపాడిన పావురానికి ధన్యవాదాలు తెలిపెను. అప్పటి నుండి చీమ, పావురం సోపతులయ్యారు.

ప్రశ్నలు:

1) చీమ ఎక్కడ పడింది? 2) చీమను ఎవరు కాపాడారు?

ఉపాధ్యాయ సూచన :
- కథను విరామచిహ్నాలు, స్వరంలోని హెచ్చుతగ్గుతో విద్యార్థులచే వంతులవారిగా చదివించండి.
- కథలోని పాత్రలకు గల సంబంధాన్ని గమనిస్తూ గొలుసులా కొనసాగుతున్న కథను తరగతిలో చెప్పేలా ప్రోత్సహించండి.

* కింది పదాలను ఉపయోగించి ప్రశ్నలు అడగండి. మీ స్నేహితులను జవాబులు చెప్పమనండి.




ఉదా.: చేప నీటిలోనే ఉంటుంది. ఎందుకు ?





ప్రశ్నకు జవాబు – జవాబుకు ప్రశ్న రాస్తా (?) గుర్తు (.) గుర్తులు పెడతా.



కోతి ఏమి తింటున్నది?

కోతి అరటిపండు తింటున్నది.



______________________

______________________



______________________

______________________



______________________

______________________

# 18. తాతయ్య ఊరిలో ఒక రోజు...

(వేసవి సెలవుల్లో కిరణ్ నానమ్మ, తాతయ్య ఉండే ఊరికి వెళ్ళాడు. రాత్రి భోజనాలు తర్వాత ఆరుబయట పడుకున్నారు.)

**కిరణ్** : తాతయ్యా! నక్షత్రాలను లెక్క పెట్టాలని చూస్తే కుదరటం లేదు.

**తాతయ్య** : వాటిని లెక్కించలేము రా. బాగా పొద్దుపోయింది ఇక పడుకో. రేపు పెందలకడనే లేచి నడకకు వెళ్ళాలి.

**కిరణ్** : నేను కూడా వస్తా తాతయ్య.

(ఉదయాన్నే తాతయ్య, కిరణ్ పొలాల వైపు నడుస్తుండగా....)

**కిరణ్** : తాతయ్యా! ఆ గుట్టల మధ్య వెలుగు ఏమిటి?

**తాతయ్య** : అది ఉదయించే సూర్యుని వెలుతురు. నగరంలో ఇలాంటి దృశ్యం కనిపించదు. తూర్పు దిక్కున సూర్యుడు ఉదయిస్తాడు. దీనినే 'సూర్యోదయం' అంటారు. పడమర దిక్కున అస్తమిస్తాడు. దానినే 'సూర్యాస్తమయం' అంటారు.

**కిరణ్** : తాతయ్యా! దిక్కులను ఎలా తెలుసుకోవచ్చు?



**తాతయ్య** : ఉదయించే సూర్యునికి ఎదురుగా నిలబడు. చేతులు పక్కలకు చాపు. నీ ముఖం వైపు తూర్పు దిక్కు. వెనుక వైపు పడమర దిక్కు. ఎడమ చేతి వైపు ఉత్తర దిక్కు. కుడిచేతి వైపు దక్షిణ దిక్కు.

**కిరణ్** : అలాగే తాతయ్య! నేను ఇప్పుడు సూర్యునికి ఎదురుగా నిలబడతాను. నాలుగు దిక్కులు చెబుతాను వినండి.

**తాతయ్య** : శభాష్! కిరణ్. చెప్పినవన్నీ చక్కగా విని జ్ఞాపకం ఉంచుకొని చెప్పావు. ఇంటికి వెళ్ళాక నీకు బహుమతి ఇస్తాను.

**కిరణ్** : ధన్యవాదాలు తాతయ్య. నానమ్మకు కూడా నాలుగు దిక్కులు చూపిస్తూ చెబుతాను. నాలుగు నేతి గారెలు ఎక్కువగా తింటాను.

**తాతయ్య** : భలే గడుగ్గాయివిరా. అలాగేలే.

**కిరణ్** : నేను పాఠశాలకు వెళ్లిన తర్వాత మా స్నేహితులకు కూడా దిక్కులు నేర్పుతాను.

(తాత, మనవడు ఇద్దరు మాట్లాడుకుంటూ ఇంటి వైపు నడిచారు.)

## ఇవి చేద్దాం

- **చెబుతా - రాస్తా.**

1. సూర్యోదయం అంటే ఏమిటి?
2. దిక్కులు ఎన్ని? వాటి పేర్లు చెప్పండి.
3. మీ పాఠశాలలో సూర్యుడు ఏ వైపు కనబడతాడు?
4. సాయంత్రం సూర్యుడు ఏ దిక్కున కనబడతాడు?
5. రాత్రిపూట ఆకాశంలో ఏమేమి కనపడతాయి?

- **పదాల ఖజానా.**

నిఘంటువు సహాయంతో కొత్త పదాలు తెలుసుకుందాం.

అస్తమయం, ఆరుబయట, ఉదయించు, దృశ్యం, గడుగ్గాయి, పెందలకడనే

- **ఉదయించే సూర్యునికి ఎదురుగా నిలబడినట్లు ఊహించుకొని క్రింది వాటిని జతపరుస్తా.**

ఉదా :

| | |
|---|---|
| ముఖంవైపు | పడమర |
| వెనకవైపు | తూర్పు |

| | |
|---|---|
| కుడిచేతివైపు | ఉత్తరం |
| ఎడమచేతివైపు | దక్షిణం |

ఉపాధ్యాయ సూచన : ● మరికొన్ని సులభమైన తక్కువ బొమ్మలు, ఎక్కువ గద్యము (టెక్స్ట్) గల కథలను చదివించి పఠనాసక్తిని పెంపొందించండి. ● కథలోని కథాంశం, పాత్రలు, సంఘటనల క్రమం గుర్తించి కథ చదివేలా ప్రోత్సహించండి.

# 19. పద్య కథలు




వేగ గర్వి చెవులపిల్లి నిద్రింపగా
పట్టు విడక కచ్ఛపమ్ము గెలిచె
నెమ్మదైన నదియె నిన్ను గెలిపించును
తెలిసి నడుచుకొనుము తెలుగు ఛాత్రా!

---



దప్పి గొనిన కాకి దాహార్తి తీరగ
కుండలోని రాళ్ళు వేసె
యుక్తి కలిగెనేని భుక్తి నొందగవచ్చు
తెలిసి నడుచుకొనుము తెలుగు ఛాత్రా!

విద్యార్థి సూచన :
- ఒక జట్టు కుందేళ్ళుగా, మరో జట్టు తాబేళ్ళుగా కథను అభినయిస్తూ పద్యాలు పాడండి
- మీరు కూడా చిట్టి చిట్టి కథలు రాయండి.

## ఇవి చేద్దాం

- అర్థం తెలుసుకుందాం.

1. ఓ తెలుగు విద్యార్థీ! తొందరగా పరిగెత్తగలననే గర్వముతో కుందేలు కాసేపు నిదురపోయింది. కాని పట్టువదలని తాబేలు నిదానంగా నడిచి విజయాన్ని పొందింది. కాబట్టి పట్టుదలయే విజయానికి దారి చూపునని తెలుసుకో.
2. ఓ తెలుగు విద్యార్థీ! దాహంతో ఉన్న కాకి కుండలో కొన్ని రాళ్లు వేసి ఉపాయంతో దాహం తీర్చుకున్నది. అలాగే ఉపాయంతో దేనినైనా పొందవచ్చును అని తెలుసుకో.

- చర్చిద్దాం - సంభాషిద్దాం.

1. కుందేలు, తాబేలు ఏం మాట్లాడుకుని పందెం వేసుకున్నాయి?
2. తాబేలు గెలవడానికి కారణాలు ఏవి? చర్చించండి.
3. కాకి-కడవ కథను గురించి మిత్రులతో సంభాషించండి.
4. నక్క-ద్రాక్ష పండ్లు బొమ్మగీసి కథ రాయండి.

### నీతి వాక్యాలు

పెద్దలను గౌరవించాలి.

గురువుల మాట వినాలి.

ఐకమత్యంతో ఉండాలి.

సత్యమునే పలకాలి.

సోమరితనం వద్దు.

తల్లిదండ్రులను పూజించాలి.

విద్యార్థి సూచన : ● చదువుదాం - ఆచరిద్దాం.

# గేయాన్ని కథగా చెబుతా!

● గేయాన్ని చదివి సొంతమాటల్లో కథ చెబుతా




**కాకి-నక్క**

చెట్టు మీద కాకి నోట
రొట్టె ఉన్నది.
నేల మీద కొంటె నక్క
కంట బడ్డది.
కాకి బావని ఒక్క పాట
పాడమన్నది.
పాడబోవ రొట్టె ముక్క
నేలబడ్డది.
క్షణంలోన నక్కబావ
నోట బడ్డది.

నీతి : పొగడ్తలకు పొంగరాదు.

## కాకి – నక్క కథను రాస్తా





**ప్రాజెక్టు పని :**

గేయంలోని పాత్రల వలె వేషధారణ చేయాలి. సొంతమాటలు, పాటల ద్వారా నాటకీకరణ చేయాలి.

ఉపాధ్యాయ సూచన : ● గేయంలోని కథను, నీతిని సొంతమాటల్లో తోటి విద్యార్థులకు చెప్పే విధంగా ప్రోత్సహించండి. కథ ముగింపు మార్చి చెప్పే సృజనాత్మకత కౌశల్యాన్ని పెంపొందించండి. ● మరికొన్ని వాస్తవ, ఊహాత్మక కథల పుస్తకాలను చదివించండి.

## వీటి గురించి చెబుతా-రాస్తా. (కృత్యం)

పేరు : కుక్క

ఇది పెంపుడు జంతువు

అరుపు : భౌ, భౌ

ఉపయోగాలు : కాపలాకాస్తుంది





పేరు : ____________________

రంగు : ____________________

రుచి : ____________________

ఉపయోగాలు : ____________________

పేరు : ____________________

రంగు : ____________________

అరుపు : ____________________

ఉపయోగాలు : ____________________



**ఉపాధ్యాయ సూచన :** విద్యార్థులతో ద్విత్వ, సంయుక్తాక్షరాలతో కూడిన పదాలను, వాక్యాలను ఉక్తలేఖనం చేయించండి. చక్కని చేతిరాతను, తప్పులు లేకుండా వ్రాయటాన్ని అలవాటు చేయించండి.

# 20. చిలకమ్మ పలుకులు

(గోపి, శాంతి పెరటి తోటలోకి వెళ్ళారు. జామకాయలు కోయటానికి ప్రయత్నిస్తున్నారు. కానీ అందలేదు. ఇదంతా చెట్టు మీది చిలకమ్మ చూసింది.)

**చిలుక** : ఏమిటి, జామకాయలు కావాలా? అయితే నేను అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి. చెబితే జామకాయలు తెంపి కిందికి వేస్తా అంది.

**గోపి** : ఓ అలాగే చిలకమ్మా.



చిలుక : మనం తినే ధాన్యాన్ని పండించేది ఎవరు?

గోపి : ఓ నాకు తెలుసు...... రైతన్న.





చిలుక : మన దేశాన్ని శత్రువుల నుండి కాపాడేది ఎవరు?

శాంతి : నాకు తెలుసు. నాకు తెలుసు... సైనికులు. .... సైనికులు



చిలుక : బస్సులో టికెట్లు ఇచ్చేది ఎవరు?

గోపి : ... కండక్టర్.



చిలుక : మీకు జ్వరం వస్తే నయం చేసేది ఎవరు?

గోపి : ... డాక్టర్

చిలుక : మీకు చాలా తెలిసే. మీకు విద్యాబుద్ధులు నేర్పేది ఎవరు?

శాంతి : ఉపాధ్యాయులు. మా ఉపాధ్యాయులు మాకు పద్యాలు, కథలు, ఆటలు ఎన్నో నేర్పారు.

**చిలుక** : అన్ని ప్రశ్నలకు జవాబులు సరిగ్గా చెప్పారు. ఇదిగో తెంపి కిందికి వేస్తున్న తియ్యటి జామపండ్లు. పంచుకు తినండి.



**గోపి, శాంతి** : ధన్యవాదాలు.

**చిలుక** : పిల్లలూ! జామపండ్లే కాదు. అన్నిరకాల పండ్లు తినాలి.

**గోపి, శాంతి** : అవును చిలకమ్మా. మేము అన్ని రకాల పండ్లతో పండ్ల కలుపు చేస్తాం. నీకూ పెడతాం.

## ఇవి చేద్దాం

- చిలుకను గురించి నాలుగు వాక్యాలు చెప్పండి.

1. బొమ్మలో పిల్లలు ఏం చేయుచున్నారు?
2. పాఠములోని సహాయకుల పేర్లు చెప్పండి.
3. మీ పరిసరాలలో మీకు సహాయపడేది ఎవరు?

**నిఘంటువు చూస్తా-అర్థాలు రాస్తా.**

పెరడు = ..............................

నయం = ..............................

విద్యాబుద్ధులు = ........................

- చదువుదాం - విరామచిహ్నాలను అర్థం చేసుకుందాం/రాస్తాం.

| | | |
|---|---|---|
| రాజు | : రవి! ఏమైంది | ? |
| రవి | : జ్వరం వచ్చింది | |
| రాజు | : అలాగా డాక్టర్ గారు ఏమన్నారు | |
| రవి | : వైరల్ జ్వరం అన్నారు. మందులిచ్చారు | |
| రాజు | : ఆరోగ్యం జాగ్రత్త | |



## పండ్ల కలుపు తయారు చేద్దాం! (కృత్యం)






1. పండ్ల ముక్కలన్ని గిన్నెలో వేయాలి.



2. పాలు ----------------------------------------




3. ----------------------------------------



4. ----------------------------------------



5. ----------------------------------------



6. ----------------------------------------

పండ్ల కలుపు (సలాడ్) గురించి ప్రశ్నలు రాయండి.

1. పండ్ల సలాడ్‌లో బెల్లం పొడి వేయవచ్చా?
2. ..................................................
3. ..................................................
4. ..................................................

# 21. తెలివిగల తాబేలు




ఆపద వచ్చినప్పుడు కంగారు పడకూడదు. కథలోని తాబేలులాగా తెలివిగా ఆలోచించాలి.

# ఇవి చేద్దాం

- **చెబుతా - రాస్తా.**

1. నీటిలో ఉండే ప్రాణుల పేర్లు చెప్పండి.
2. ఈ పాఠంలో ఎవరెవరు మాట్లాడుకున్నారు?
3. తోడేలుకు తాబేలు ఎక్కడ కనిపించింది?
4. తోడేలు ఎందుకు తాబేలును తినలేకపోయింది?
5. ఈ కథ నుండి నీవు ఏమి తెలుసుకున్నావు?
6. ఈ కథలో మీకు ఏమి నచ్చింది? ఏమి నచ్చలేదు?
7. కథను గురించి నీ మిత్రులను కొన్ని ప్రశ్నలు అడుగు.

- **కింది వాక్యాలను ఎవరన్నారో రాస్తా.**

1. ఎంత తిరిగినా ఆహారం దొరకలేదు ........................
2. నన్ను కాసేపు నీళ్ళలో నానబెట్టు ............................
3. అబ్బ! ఎంత గట్టిగా ఉందో ..................................
4. వేగంగా నీటిలో ముందుకు సాగిపోతా .....................

- **పదాలను చిత్రాలతో జతపరుస్తా.**

    

తాబేలు　　తోడేలు　　పీత　　చేప　　నత్త

- **చర్చా వేదిక :** తాబేలు మాటలను తోడేలు వినటం సరైనదా? కాదా? చర్చించండి. రాయండి.

______________________________________________

______________________________________________

ఉపాధ్యాయ సూచన : పిల్లలు స్వయంగా తరగతి ముందు కథను చదివేలా ప్రోత్సహించండి. స్వయంగా కథలు తయారు చేసేల చూడండి.

# కాగితం చేప తయారు చేద్దాం. (కృత్యం)

- ఉపాధ్యాయుల సహాయంతో కాగితం చేపను తయారు చేస్తా. (కృత్యం)



ఒక చతురస్రాకారం గల రంగు కాగితం తీసుకుంటూ.



చుక్కల ప్రకారం కాగితాన్ని చింపుతా.



మూడు త్రిభుజాలుగా చేస్తా.



చిన్న త్రిభుజాలను ఒకదానిపై ఒకటి చేప తోకలాగా అతికిస్తా.



పెద్ద త్రిభుజాన్ని, చిన్న త్రిభుజాలను కలిపి చేపలాగా అతికిస్తా. కన్నుగీస్తా. అంతే చేప సిద్ధం అయింది.

- స్నేహితులకు ఒకదాని తరువాత ఒకటిగా సూచనలు ఇస్తా.
- నేను నేర్చుకున్న కాగితం పడవ, చేపలను నేర్పిస్తా.

ఉపాధ్యాయ సూచన : విద్యార్థులను జట్లుగా చేయండి. ప్రతి జట్టు దగ్గరకు వెళ్ళి అంచెలవారిగా కాగితం మడవటం, చింపటం, అతికించటం ద్వారా కాగితం చేపను తయారు చేయటం నేర్పండి. వాటిని పఠనమూలలో వేలాడదీయించండి.

# కుందేలు-దుప్పి

- **ఊహిస్తా - కథ రాస్తా**

కేవలం చిత్రాల ఆధారంతో ఊహించి కథను రాస్తా.



- కుందేలు-దుప్పి కథ రాస్తా.

- భాషాగమ్మత్తు

- అర్థాన్ని గమనిస్తూ చదువుదాం.

కరం - కారం

కలం - కాలం

కలువ - కాలువ

నెల - నేల

మెడ - మేడ

వరం - వారం

- ఎటు చదివినా ఒకటే.

కిటికి

నటన

పులుపు

మడమ

జలజ

వికటకవి

ఉపాధ్యాయ సూచన : అప్పుడప్పుడు పదాల, వాక్యాల ఉక్తలేఖనం ఇవ్వండి.

# 22. తాడు గ్రంథాలయం

పుస్తకాలు పుస్తకాలు
చక్కని సోపతులు,
వాస్తవ, కల్పిత కథలు ఉంటాయెన్నో వాటిలో.

- తాడు గ్రంథాలయంలో మీకు నచ్చిన పుస్తకాలను తీసుకోండి. చదవండి.
- పఠన మూలలోని పుస్తకాలను చక్కగా అమర్చండి.




- పుస్తకాలలో ఏమేమి ఉంటాయి?
- నీవు చదివిన వాటిలో నచ్చిన కథను చెప్పు.

విద్యార్థి సూచన : తరగతి/పాఠశాల గ్రంథాలయం నుండి వాస్తవ, ఊహాత్మక కథల పుస్తకాలను ఇంటికి తీసుకు వెళ్ళండి. చదివిన విషయాలను మిత్రులతో పంచుకోండి.

# 23. పుణె సందర్శనం

**ఉపాధ్యాయుడు :** పిల్లలూ! మీ అందరికి రెండవ తరగతిలోనికి స్వాగతం.

**పిల్లలు :** నమస్కారం సార్, ధన్యవాదాలు.



**ఉపాధ్యాయుడు :** మీరు సెలవుల్లో ఏంచేశారు? ఒక్కొక్కరుగా చెప్పండి.

**గోపి :** మేము మా మేనమామ ఊరు పుణెకి వెళ్ళాము.

**ఉపాధ్యాయుడు :** అలాగా! పుణెలో ఏం చూశావు? అందరికీ చెప్పు.

**గోపి :** మామయ్య లాల్‌మహల్‌కి తీసుకువెళ్లారు. అందులో శివరాయుడు బాల్యంలో కొంతకాలం తల్లి వీరమాత జీజాబాయితో ఉన్నాడంట.



సాయంత్రం 'శనివార్‌వాడ'కు వెళ్లాము. మామయ్య మా అందరికి కొరకు ప్రవేశ టికెట్ తీసుకున్నాడు. అక్కడ జరిగే సౌండ్ అండ్ లైట్ షో కూడా చూశాము.

మరుసటి రోజు 'సింహగడ్' కోటకి వెళ్ళాము. అక్కడ తానాజీ మాలుసరే పరాక్రమం తెలుసుకున్నాము. చాలా గొప్పగా అనిపించింది. కోటంతా తిరిగి చూశాము. కాసేపు విశ్రాంతిగా కూర్చున్నాం. మామయ్య అక్కడ దొరికే ఉల్లి బజ్జీలు, ముంత పెరుగు తెచ్చిచ్చారు. మామయ్య మేము చూసిన ప్రదేశాల వీడియోలు తీశారు. మీరు అనుమతిస్తే రేపు చూపెడతాను.



**ఉపాధ్యాయుడు :** అలాగే గోపి తీసుకురా రేపు మన తరగతికి స్మార్ట్ టి.వి. వస్తుంది. అందులో వేసి చూపెడదాం. (పిల్లలందరూ చప్పట్లు కొట్టారు.)

## ఇవి చేద్దాం

### మాట్లాడుకుందాం:

1. పాఠంలోని చిత్రాల గురించి మాట్లాడండి.
2. పాఠంలో గోపి తరువాత నీ వంతు వస్తే.... ఏమి చెబుతావు?
3. పాఠంలోని పొల్లు అక్షరాలకు వలయం చుట్టండి.
4. నీకు నచ్చిన ఒక ప్రదేశం గురించి చెప్పు.
5. వేసవి సెలవుల్లో ఏదైనా కొత్త ఆట నేర్చుకున్నారా?

### నిఘంటువును చూద్దాం. కొత్తపదాల అర్థం తెలుసుకుందాం.

బాల్యం | పరాక్రమం | అనుమతి

# 24. సరదా సరదా డిజిటల్ తరగతి



**అమ్మమ్మ** : వేదాంతీ! ఏంటి ఇవాళ చాలా సంతోషంగా ఉన్నావు?

**వేదాంతి** : ఈ రోజు మా తరగతిలోకి పెద్ద టి.వి. తెచ్చారు. దానిని స్మార్ట్ టి.వి. అంటారట.

**అమ్మమ్మ** : ఓహో! అలాగా!

**వేదాంతి** : ఆ టి.వి. లో మా పాఠ్యపుస్తకంలోని పాఠాన్ని చూపిస్తూ టీచర్ గారు పాఠం చెప్పారు. వేరే కథలు, కార్టూన్లు, పాటలు కూడా చూపెట్టారు.

**అమ్మమ్మ** : అలాగా భలేగా ఉందే!

**వేదాంతి** : అందులో బొమ్మలు కూడా గీయవచ్చు. వాటికి రంగులు వేయవచ్చు.

**అమ్మమ్మ** : అంటే ఇప్పుడు మీ తరగతి సరదా సరదా తరగతి అన్నమాట. ఆడుతూ పాడుతూ చక్కగా చదువుకోండి.

**వేదాంతి** : అవును అమ్మమ్మ ఇప్పుడు మా తరగతి సరదా సరదా డిజిటల్ తరగతి.

**మాట్లాడుకుందాం:**

1. వేదాంతి ఎందుకు చాలా సంతోషంగా ఉంది?
2. స్మార్ట్ టి.వి. గురించి వేదాంతి ఏమి చెప్పింది?
3. మీ పాఠశాలలోని స్మార్ట్ టి.వి. గురించి రాయండి.

# లెక్కల్లో పక్కా

- కింది చిత్రంలో ఏం మాట్లాడుకున్నారో ఊహించి రాస్తా.




**వ్యతిరేక పదాలు నేర్చుకుంటా.**

- వెళ్ళుట × వచ్చుట
- ఎక్కుట × దిగుట
- కొనుట × అమ్ముట
- లోపల × బయట

# షరతులతో కూడిన సూచనలు

- తప్పు (✗) ఒప్పు (✓) లను గుర్తిస్తా.



గ్లాసులో కావలసినంతే నీరు నింపుకొని తాగాలి. మిగిలితే వాటిని మొక్కలకు పోయాలి. (   )

గ్లాసు నిండా నింపుకొని కావల్సినంత నీరు తాగాలి.
మిగతావి పారబోయాలి. (   )

వర్షం పడితే ఆరుబయట మొక్కలకు నీరు పోయాలి. (   )

నీరు పోయకూడదు. కాని కలుపు మొక్కలు తీసివెయ్యాలి. పాదులు చేయ్యాలి. (   )



బజారు నుండి కూరగాయలు, పండ్లు సంచులలో తెస్తారు. వాటిని ......

ప్లాస్టిక్ సంచిలో తేవాలి. (   )    గుడ్డ సంచిలో తేవాలి. (   )





## ఇవి చేద్దాం

- **వ్యతిరేక పదాలు**

వెళ్ళుట - వచ్చుట

ఉన్నాడు - లేడు

అక్కడ - ఇక్కడ

- **ఒకటి - ఒకటి కన్నా ఎక్కువ**

కోట - కోటలు

బజ్జీ - బజ్జీలు

తరగతి - తరగతులు

- **భాషా క్రీడ**

పదాల అంత్యాక్షరి.

ఉదా: కలప, పలక, కడవ, వల, లత, తలగడ

1. పడవ, ..................., ..................., ..................., ...................

2. కమల, ..................., ..................., ..................., ...................

## భాషాగమ్మత్తు

# చకచకా పలుకుదాం

గాదెలోన కందిపప్పు -
గాదె కింద పందికొక్కు





కాకీక కాకికి కోక

# మూడు చేపల కథ

చదువుతా, తెలుసుకొంటా, జవాబులు రాస్తా.

ఒక చెరువులో మూడు చేప స్నేహితులు ఉన్నాయి. ఒకటి దూరదర్శి-ముందుగా ఆలోచిస్తుంది. రెండవది సమయస్ఫూర్తి-సమయానికి తగినట్లు ఆలోచిస్తుంది. మూడవది-బద్ధకస్తురాలు-సోమరి. ఎండాకాలం వచ్చింది. జాలర్లు చెరువు ఎండిపోతుంది. సులభంగా చేపలు పట్టవచ్చు అంటూ ఆ దారిన వెళ్లారు.అది విన్న దూరదర్శి మిత్రులకు చెప్పింది. ఆపద వచ్చినప్పుడు కదా చూసుకుందాంలే! అన్నాయి. దూరదర్శి కాలువ ద్వారా వేరే చెరువులోకి వెళ్ళింది. మర్నాడు జాలర్లు వచ్చారు. సమయస్ఫూర్తి బురదలో దాక్కుందామా? అన్నది. బద్ధకస్తురాలు వలను విసిరేవరకు సోమరితనంతో ఉన్నచోట ఉండిపోయింది. వలలో చిక్కుకుంది.కాబట్టి ఎప్పటి పని అప్పుడే చేయాలి. కథ ద్వారా ఏమి తెలిసింది? ఎప్పటి పనులు అప్పుడే చేసుకోవాలి అని కదా!



ప్రశ్నలు.

1) చెరువులోని మూడు చేపల పేర్లు ఏమిటి?

2) జాలర్లు ఏం మాట్లాడుకున్నారు?

3) దూరదర్శి, సమయస్ఫూర్తి ఎలా తప్పించుకున్నాయి?

4) బద్ధకస్తురాలికి ఏమైంది?ఎందుకు?

హలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు **18** సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098
NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) **1098**-అనునది జాతీయ **24** గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

కొత్త వెలుగువైపు
Towards a new dawn

ఉపాధ్యాయ సూచన : POCSO e-box గురించి, CHILD LINE **1098** గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు **1098** నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె

बालभारती इयत्ता दुसरी (तेलुगु)

₹ 64.00